## బీఆర్ఎస్ అధినేతకు పలువురి పరామర్శ



యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని, త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

-హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 13

## ఎమ్మెల్యే గంగులకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు

కరీంనగర్ నియోజకవర్గంలో నాలుగోసారి విజయం సాధించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు బుధవారం మీ సేవా కార్యాలయంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గందె కల్పనతో పాటు వొల్లాల సమత, నలమాచు రాణి, సల్వాజి దీప, గంగిపెల్లి అంజలి, సంకీర్తన పాల్గొన్నారు.

-కార్పొరేషన్, డిసెంబర్ 13

# జిల్లాను అన్నింటా అగ్రగామిగా నిలుపుతా

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లాకు..
- ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు, నాయకులు




రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖలమంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కరిస్తున్న కార్యకర్తలు

రాంనగర్, డిసెంబర్ 13: ఉమ్మడి కరీంనగర్‌ను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుపుతానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కరీంనగర్ తనకు జన్మనిస్తే హుస్నాబాద్ రాజకీయంగా పునర్జన్మనిచ్చిందని వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన ఆయకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మానకొండూర్ ఎమ్మెల్యే, ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకులు వొడితల ప్రణవ్‌బాబు, పురుమల్ల శ్రీనివాస్, సిటీ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నరెడ్డి వెంట రాగా డప్పు చప్పుళ్లు, మేళ తాళాలతో భారీ ర్యాలీ తీశారు. అనంతరం ఇందిరాచౌక్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో పొన్నం మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకేనని కరీంనగర్ జిల్లాకు నేను ఎంతో రుణపడి ఉంటానని, ఆ రుణం తీర్చుకునే అవకాశం ఇచ్చిన ఉమ్మడి జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజకీయ గురువు అయిన చొక్కారావు 1973 లో రాష్ట్ర రవాణా మంత్రిగా పని చేశారని, 50 ఏళ్ల తరువాత అదే మంత్రిగా ఆయన శిష్యునిగా అదే పదవిలో కొనసాగడం తన అదృష్టంగా భావిస్తానన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా శ్రీధర్‌బాబు, నేను మంత్రులుగా ఉన్నామని పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయిన ఐదుగురిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తానన్నారు. అనంతరం డీసీసీ కార్యాలయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లారు.

## పార్టీ పటిష్టానికి కలిసికట్టుగా కృషి చేయాలి

- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుపై దృష్టిపెట్టాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, డిసెంబర్ 13: కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పార్టీ పటిష్టానికి కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పాటుపడాలని కోరారు. జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్‌హాల్‌లో జగిత్యాల అర్బన్, రూరల్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతతో కలిసి పాల్గొన్నారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం లేదని అధైర్య పడవద్దని, దేశంలో ఎక్కడాలేని విధంగా కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరిగిందన్నారు. కొన్ని ప్రత్యేక కారణాల దృష్ట్యా ప్రజలు మార్పు కోరుకున్నారని చెప్పారు. అయినా 39 మందితో రాష్ట్ర అసెంబ్లీలో గట్టి ప్రతిపక్షం ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ హామీలు ప్రజలకు అమలు చేసే దిశగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు ములాసపు లక్ష్మి, రాజేంద్రప్రసాద్, జడ్పీటీసీ మహేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్‌రావు, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, మండలాధ్యక్షుడు బాల ముకుందం, పీఏసీఎస్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, సందీప్ రావు, ఆర్బీఎస్ మండల కన్వీనర్లు నక్కల రవీందర్ రెడ్డి, జుంబర్తి శంకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చెరుకుజాన్, గంగాధర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేశ్, ఆర్బీఎస్ సభ్యులు కట్ట రాజేందర్, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, ఏఎంసీ, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు అసిఫ్, సురేందర్ పాల్గొన్నారు.

# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు

- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి
- అంబేద్కర్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం
- ఆటల పోటీలు ప్రారంభం




జెండాఊపి పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్

కొత్తపల్లి, డిసెంబర్ 13: సమాజంలో దివ్యాంగులు సాధారణ వ్యక్తులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తు స్ఫూర్తి ప్రదాతలుగా నిలువాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. బుధవారం కరీంనగర్‌లోని బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను నిర్వహించగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రుల కన్నా టీచర్లు, గార్డియన్లు అండగా నిలుస్తూ ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. జిల్లాస్థాయి పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటాలని సూచించారు. అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఆత్మవిశ్వాసంతో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డీవైఎస్‌వో రాజవీర్, డీఆర్డీవో శ్రీలత, దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, కమల, ఏసీడీపీవోలు సౌందర్య, అరవింద, దివ్యాంగుల సంఘాల బాధ్యులు జక్కం సంపత్, వెన్నం శ్రీనివాస్, కొత్తూరు స్వామి, ఐలి లింగమూర్తి, శ్రీవాణి, మంచాల రాజేందర్, కైరి అంజయ్య గౌడ్, జాపాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- ఏసియన్ గేమ్స్-22 విజేత అగసార నందిని
- ప్రతిమ వైద్యకళాశాలలో వార్షిక క్రీడోత్సవం



ప్రతిమ వైద్య కళాశాల 20వ వార్షిక క్రీడోత్సవంలో ముఖ్య అతిథిగా ఏషియన్ 2022 గెమ్ హెప్టాథ్లాన్ బ్రాంజ్ మెడలిస్టు అగసార నందినిని సన్మానిస్తున్న ప్రతిమ సిబ్బంది

కరీంనగర్ రూరల్: డిసెంబర్ 13: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఏషియన్ గేమ్స్-22లో హెప్టాథ్లాన్‌లో కాంస్య పతక విజేత అగసార నందిని అన్నారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని ప్రతిమ వైద్య కళాశాలలో 20వ వార్షిక క్రీడోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిమ వైద్య విధాన పరిషత్ డిన్ డాక్టర్ అచంట వివేకానందతో కలిసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఆటల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ధృఢత్వం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ సీ రాంచందర్‌రావు, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ ప్రేంసాగర్‌రావు, ఫిజికల్ డైరెక్టర్ వేణుకిషన్‌రావు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ టీ కేకే నాయుడు, డాక్టర్ ఆనందం, డాక్టర్ కిషన్ రెడ్డి, డాక్టర్ రాములు, డాక్టర్ మానస్, డాక్టర్ రూపూషిక, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ ప్రశాత్, డాక్టర్ ఎం శ్రీకాంత్, పీఆర్‌వో సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.